# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

గురువారం 8 జనవరి 2026 www.prajaswaramdaily.com 1 PM




## కేసీఆర్‌ను కలవనున్న మంత్రులు

**మేడరం జాతరకు రావాలని ఆహ్వానం**

**హైదరాబాద్ ,ప్రజాస్వరం**

ఇవాళ మధ్యాహ్నం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ ని మంత్రులు కొండా సురేఖ, సీతక్క కలవనున్నారు. మేడారం జాతరకు రావాలని కేసీఆర్ కి ఆహ్వాన పత్రికను మంత్రులు అందజేయనున్నారు.

## 1.2 కోట్ల చైనా మాంజా పట్టివేత

**సీపీ సజ్జనార్ వెల్లడి**

**హైదరాబాద్, ప్రజాస్వరం**



రూ.1.2 కోట్ల విలువ చేసే చైనా మాంజాను పోలీసులు పట్టుకున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయానికి సిద్దంగా ఉన్న రూ.1.2 కోట్ల విలువ చేసే చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారన్నారు. కొన్ని రోజులుగా చైనా మాంజాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి పోలీసులు సోదాలు చేశారన్నారు. ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి చైనా మాంజాను ఆర్డర్‌పై దుకాణదారులు తెప్పిస్తున్నారన్నారు. సౌత్ వెస్ట్ జోన్‌లో అత్యధికంగా 34 కేసులు నమోదు.. 46 మంది అరెస్ట్ చేశామని తెలిపారు. నగర వ్యాప్తంగా చైనా మాంజాను అమ్ముతున్నవారిపై 103 కేసులు నమోదు.. 143 మంది అరెస్ట్ చేశామన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**నలుగురు మృతి.. యువతికి తీవ్రగాయాలు**

**రంగారెడ్డి జిల్లా మోకిలా సమీపంలో ఘటన**

**రంగారెడ్డి, ప్రజాస్వరం**

కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. మోకిలా రోడ్డుపై అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. నక్షత్ర అనే యువతికి తీవ్ర గాయాలయ్యాయ. యువతికి ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని ఏసీపీ తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ప్రాంతంలోని మీర్జాగూడ గేట్ సమీపంలో ఓ స్పోర్ట్స్ కారు అధిక వేగంతో అదుపు తప్పి, రోడ్డు



డివైడర్‌ను, చెట్టును ఢీకొట్టింది. కారులో ఉన్న నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించగా, ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అదుకున్న మోకిలా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.

**వాహనంలో ఐదుగురు విద్యార్థులు ఉన్నారని, వీరు మంది ఐసీఎఫ్ఐఐ విశ్వవిద్యాలయం (ఐబీఎస్)లో చదువుతున్నారని, మృతులను రెండవ సంవత్సరం బిబిఎ విద్యార్థి సూర్య తేజ, మూడవ సంవత్సరం బిబిఎ విద్యార్థులు సుమిత్- శ్రీ నిఖిల్, ఎంజిఐటి విద్యార్థి రోహిత్‌గా పోలీసులు గుర్తించారు. గాయపడిన విద్యార్థిని, మూడవ సంవత్సరం బిబిఎ విద్యార్థి నక్షత్ర నగరంలో చికిత్స పొందుతున్నట్లుగా తెలిపారు.**

# నీటి వాటాలు రివర్స్

**నాడు ..ఉమా భారతి సమక్షంలో చంద్రబాబు, కేసీఆర్, హరీష్ రావు ఒప్పందం**

**తెలంగాణకు 571 టీఎంసీలు.. ఏపీకి 299 టీఎంసీలు**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

పీఆర్ఎల్ఐ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ చేసిన తప్పు తెలిసి కూడా బీఆర్ఎస్ ఎందుకు బయట పెట్టలేదు? అని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కృష్ణా జలాలను గత ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదన్నారు. 60 టీఎంసీల నీళ్లు వృధాగా సముద్రంలో కలిసిపోయాయని అన్నారు.



**కృష్ణా జలాల్లో వాటా ప్రకారం తెలంగాణకు 571 టీఎంసీ నీళ్లు రావాలని, 299 టీఎంసీ నీళ్లు ఏపీకి వెళ్ళాలని చెప్పారు. కానీ వాటాలు రివర్స్ అయ్యాయని పేర్కొన్నారు. నాడు ఉమాభారతి సమక్షంలో చంద్రబాబు, కేసీఆర్, హరీష్ రావు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు.**

# ‘ధురంధర్’ బ్యాన్‌పై జోక్యంచేసుకోండి

**ప్రధాని మోదీకి ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ లేఖ**

**ఢిల్లీ, ప్రజాస్వరం**

‘‘బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈలో నిషేధం విధించారని ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ .. ప్రధాని మోదీకి లేఖ రాసిన లేఖలో పేర్కొంది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని గుర్తు చేశారు. పైన పేర్కొన్న దేశాల్లో దీనిపై నిషేధం విధించడం మా భావ ప్రకటనా స్వేచ్ఛను అణిచివేయడమే.. ఎందుకంటే ఇది ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలోనే అతిపెద్ద హిట్‌గా నిలిచింది’’ అని అసోసియేషన్ పేర్కొంది. ఆ గల్ఫ్ దేశాలు మనకు మిత్ర దేశాలే కాబట్టి ఈ చిత్రం విడుదల విషయంలో జోక్యం చేసుకోవాలని మోదీని నిర్మాతల మండలి అభ్యర్థించింది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం రూ.కోట్లు కొల్లగొడుతోంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా




రూ.1,220 కోట్లు తన ఖాతాలో వేసుకుంది. ఇండియాలో రూ.831.40 కోట్లు వసూలు చేసింది. భారతీయ చలనచిత్ర చరిత్రలో సింగిల్ లాంగ్వేజ్‌లో మాత్రమే విడుదలై ఈ స్థాయి వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నెలకొల్పింది.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**సీసీ పనులు ప్రారంభిస్తున్న సర్పంచి కంచనపల్లి నాగరాణి,స్వామి గౌడ్**

**గ జ్వెల్/ములుగు జనవరి 08 ప్రజస్వరం**

మండల పరిధిలోని సింగన్నగూడ గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచి కంచనపల్లి నాగరాణి, స్వామిగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి రెడ్డి చరణ్ రాజ్, పంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి, వార్డుసభ్యులు అనంగళ్ల మహేశ్వరి శ్రీకాంత్, ఎలిగేటి స్రవంతి నాగరాజు, తాళ్ల నరేష్, బయ్యారం రాజుగౌడ్, భక్తుల రాణి, పోచయ్య, బొర్ర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**డి.ఎస్.పి నరేందర్ గౌడ్**

**తూప్రాన్ జనవరి 8 ప్రజాస్వరం, పూర్ణ రాజ్ గౌడ్ ప్రతినిధి**



పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉద్యోగస్తులు వ్యాపారులు ఇంటికి తాళం వేసి గ్రామాలకు వెళ్లతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు నిఘా తోపాటు సీసీ కెమెరాల నిఘా ఉంటుందని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు తాళం వేసిన ఇంట్లో బంగారు ఆభరణాలు సాధ్యమైనంతవరకు లేకుండా చూడాలని ఆయన తెలిపారు సెలవు రోజులలో దొంగతనాలు చేసే దుండగులు తాళం వేసి ఇంటి నే టార్గెట్ చేస్తారని ఆయన తెలిపారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్/మార్కుక్ జనవరి 8(ప్రజాస్వరం)..**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన గంగమొల్ల నర్సింలు(60)అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి



ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్ కొండపోచమ్మ డైరెక్టర్ కిషన్ డేగల నర్సింలు లక్ష్మణ్ కాళిదాస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**తూప్రాన్ జనవరి 8 (ప్రజాస్వరం) : పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి**

తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన గోపాల్ కిష్టయ్య శ్యామల లకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష 11 వేల రూపాయల చెక్కు ల ను పంపిణీ చేసిన సర్పంచ్ సంతోష్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతగనో ఉపయోగ పడుతుంది అని సంతోష్ రెడ్డి అన్నారు చెక్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి మాజీ సర్పంచ్ రమేష్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



తిరుమల శ్రీవారిని ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో హాస్యనటుడు బ్రహ్మానందం, నటుడు శ్రీరామ్ దంపతులు, సింగర్ మంగ్లీ ఉన్నారు.

**తిరుమల, ప్రజాస్వరం**

## చిరుత సంచారంతో తండావాసుల ఆందోళన

**తూప్రాన్ జనవరి 8 ప్రజాస్వరం పూర్ణ రాజ్ గౌడ్ ప్రతినిధి**

మెదక్ జిల్లా మాసాయిపేట్ (మం) నడిమి తండా అటవీ ప్రాంతం లో చిరుత పులి సంచారంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు తండా సర్పంచ్ రాము ఫిర్యాదుతో తండాకు చేరుకున్న అటవీశాఖ అధికారులు భయాందోళనలో తాండవాసులు రైతులు సంఘటన సలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు రాత్రి సమయంలో వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లొద్దు అని ఇంటి నుండి బయటకు రావొద్దు అని హెచ్చరించారు చిరుత సంచారిస్తున్న ప్రదేశాన్ని గుర్తించి బోన్ లు ఏర్పాటు చేసి త్వరలోనే చిరుత పులి ని బంధించి తీసుకెళ్తామని అటవీ శాఖ అధిరులు భరోసా ఇచ్చారు వ్యవసాయపోలాల వద్ద పశువులు ఉన్నాయాని వ్యవసాయ పొల్లల వద్దకు రైతులు రాత్రి సమయంలో వెళ్ళకూడదని అధికారులు రైతు లను కోరారు

